# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి



అర్జీదారుతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ జే అరుణ శ్రీ

పెద్దపల్లి, డిసెంబర్18: ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను పరిష్కారించాలని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ జే అరుణ శ్రీ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజల వద్దను అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమివ్వాలని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. అర్జీదారు ఒకే సమస్యపై పలు మార్లు తిరగకుండా అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి

# డిగ్రీ ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 18 : శాతవాహన యూనివర్సిటీ ఇటీవల విడుదల చేసిన డిగ్రీ ఐదో సెమిస్టర్ ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. బీఎస్సీ మ్యాథ్స్‌లో కే అవని (9.31), పీ ఉషారాణి (9.03), కే సౌమ్య (9.02), బీఎస్సీ సైన్స్‌లో షాహిస్తా (9.2), బీకామ్‌లో రీంశ అంజుమ్ (9.18), కే సుస్మిత (9.12), సృజన (9.11), బీ స్వేశిక (9.08), బీఎస్సీలో ఎ. సుమనశ్రీ (9.1) సాధించినట్లు వివరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సోమవారం కళాశాలలో పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ నీతా రెడ్డి, అధ్యాపకులు తదితరులున్నారు.



మల్లన్నగుట్టపై ఒగ్గు పూజారులు వేసిన పట్నం

# ఘనంగా షష్ఠి బోనాలు ప్రారంభం

- ధర్మారం మల్లన్న గుట్టపై మల్లికార్జున స్వామి పట్నాలు.. వైభవంగా కల్యాణోత్సవం
- హాజరైన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మారం,డిసెంబర్18: మండల కేంద్రంలోని మల్లన్న గుట్టపై పర్వతాల మల్లన్న (మల్లికార్జున స్వామి) షష్టి వారాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మల్లన్న ఆలయ కమిటీ, యాదవ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. స్థానిక యాదవులు బోనాలతో డీజే సౌండ్స్ మధ్య ఊరేగింపుగా గుట్టపైకి చేరుకున్నారు. అనంతరం మల్లన్న గర్భగుడి ఎదుట మండపంలో ఒగ్గు పూజారులు, మక్కపల్లి నర్సయ్య బృందం ఆధ్వర్యంలో మల్లన్నను కొలిచారు. స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. వేడుకలకు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వేర్వేరుగా స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. వారికి మల్లన్న ఆలయ కమిటీ సభ్యులు, యాదవులు స్వాగతం పలికారు. సర్పంచ్ పూస్కూరు జితేందర్‌రావు, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ సన్మానించారు. కాగా భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీ -1 తుమ్మల రాంబాబు,ఉప సర్పంచ్ లత,ఆర్‌బీఎస్ క్లస్టర్ కోఆర్డినేటర్ దేవి రాజలింగయ్య,బీఆర్ఎస్‌వి నియోజక వర్గ కోఆర్డినేటర్ సల్వాజి మాధవ రావు, మల్లన్న ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆవుల రాజేశం,ఉపాధ్యాక్షుడు ద్యాగేటి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి నలిగేటి గట్టయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు తుమ్మల కొమురయ్య, మాజీ ఎంపీటీసీ పాలకుర్తి రేణుక పాల్గొన్నారు.

# అధికారులు పారదర్శకంగా విధులు నిర్వర్తించాలి

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



మాట్లాడుతున్నమంత్రి శ్రీధర్ బాబు



గౌరవవందనం స్వీకరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

మంథని, డిసెంబర్ 18: ప్రభుత్వ శాఖల అధికారులు పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండ శంకర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. ఇకపై వ్యక్తి కేంద్రంగా కాకుండా ప్రజలే కేంద్రంగా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగుతుందన్నారు. త్వరలో సిటిజన్ చార్టర్ ప్రవేశ పెడుతామని చెప్పారు. ప్రజల ఇచ్చే దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. కార్యాలయాల చుట్టూ తిప్పించుకునే అలవాటు మానివేయాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల సమయం వృధా చేయవద్దన్నారు.అధికారులపై ఎటువంటి రాజకీయ ఒత్తిడి ఉండదని స్పష్టం చేశారు.మంథని సమగ్ర అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటామని చెప్పారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా పరిశ్రమల స్థాపనకు అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అనంతరం ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు శ్రీధర్‌బాబును గజామాలతో సన్మానించారు. అదే కార్యాలయ ఆవరణలో సైతం మంథని నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు శ్రీధర్‌బాబు సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య, ఎంపీడీవో రమేష్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుముల సతీష్, మంథని లక్ష్మణ్, ఆర్ల నాగరాజులతో పాటు ఇతర శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**పోలీసుల గౌరవ వందనం**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి తొలిసారి మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పోలీసులు గౌరవ వందనం చేసి స్వాగతం పలికారు. మంత్రిని జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వంగా కలిసి సన్మానించారు. అంతకు ముందు స్థానిక శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయాన్ని శ్రీధర్‌బాబు దర్శించుకొని పూజలు చేశారు. డిప్యూటీ ఆర్ఎంలు భూపతిరెడ్డి, సత్యనారాయణ, మంథని డీఎం రాజశేఖరం, అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపిక

ఎలిగేడు, డిసెంబర్ 18: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) జాతీయస్థాయి అండర్ -19 చెస్ పోటీలకు ఎలిగేడుకు చెందిన తాటిపెల్లి వినీల ఎంపికైనట్లు అసోసియేషన్ బాధ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15, 16 తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన ఎంపిక పోటీల్లో వినీల ప్రతిభ చూపింది. ఈ నెల 26 నుంచి 30 వరకు తమిళనాడులోని వేలూరులో నిర్వహించనున్న జాతీయ స్థాయి అండర్ -19 బాలికల విభాగంలో చెస్ పోటీలకు అర్హత సాధించింది. వేలూరులో నిర్వహించనున్న పోటీల్లో వినీల పాల్గొనున్నది. తెలిపారు. ఈ సందర్భంగా వినీలను పలువురు ఉపాధ్యాయులు, ఎలిగేడు గ్రామ ప్రజలు అభినందించారు.

## తెలంగాణ జీవశాస్త్ర ఫోరం జిల్లా కమిటీ ఎన్నిక



అంజన్ కుమార్

పెద్దపల్లి కమాన్/జ్యోతినగర్, డిసెంబర్ 18 : తెలం గాణ జీవశాస్త్ర ఫోరం జిల్లా కమిటీ ఎన్నికలు పెద్దపల్లి ఎమ్మార్సీలో సోమవారం నిర్వహిం చారు. ఎంఈవో సురేందర్ కుమార్ అధ్యక్ష తన ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొంతుల కుమార్ సమక్షంలో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా గూళ్ల అంజన్ కుమార్ (జడ్పీహెచ్ఎస్, ఎన్టీపీసీ), ప్రధాన కార్యదర్శిగా మూల నరేశ్, అసోసియేట్ అధ్యక్షుడిగా సముద్రాల కృష్ణ మోహన్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్‌గా డీ శంకరయ్య, ట్రెజరర్‌గా జీ దేవేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జొన్నల రవీందర్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా పరిమళా దేవి, మీడియా సెక్రటరీలుగా మహిపాల్ రెడ్డి, మహేశ్వర్, కార్యదర్శులుగా భూంరావు, స్వామి, మల్లేశ్, గోపాల్, సుమన్, కిషన్, మహిళా కార్యదర్శులుగా సాధన, ధన లక్ష్మి, పద్మావతి, గీతాదేవి ఎన్నికయ్యారు.

## కొనసాగుతున్న పత్తి కొనుగోళ్లు

పెద్దపల్లి, డిసెంబర్18: పెద్దపల్లి ఏఎంసీలో పత్తి కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. సోమవారం క్వింటాలు పత్తికి గరిష్ఠ ధర రూ. 6591 పలికింది. 269 మంది రైతులు 1353 క్వింటాళ్ల పత్తిని వ్యాపారులు కొనుగోలు చేశారు. క్వింటాలుకు కని ష్ఠ ధర రూ. 5811, గరిష్ఠ ధర రూ. 6591, మోడల్ ధర రూ. 6488 లభించిందని లభించిందని మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజు పృథ్వీరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## జాతీయస్థాయి పోటీల్లో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల నిర్వాహకులు

సుల్తానాబాద్, డిసెంబర్ 18 : ఈడాక్ కరికులం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నిర్వహించిన పలు పలు పోటీల్లో సుల్తానాబాద్‌కు చెందిన ఐపీఎస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను చూపి పతకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 150 మంది హాజరయ్యారు. ఇందులో ఐపీఎస్ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్బంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దీపాలంకరణ పోటీలు

రామగిరి, డిసెంబర్ 18: సింగరేణి ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని మహిళలకు సోమవారం స్థానిక కమ్యూనిటీ హాలులో దీపాలంకరణ పోటీలు నిర్వహించారు. సేవా అధ్యక్షురాలు ఎస్ అలివేణి సుధాకర్ రావు, కేవిజయలక్ష్మి వెంకటేశ్వర్లు పోటీలను ప్రారంభించారు. రంగవల్లులు వేసి దీపాలతో అలంకరించారు. విజేతలకు ఈనెల 23న స్థానిక రాణిరుద్రమదేవి స్టేడియంలో నిర్వహించనున్న సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో బహుమతులు అందజేసి సత్కరించనున్నట్లు తెలిపారు. కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్ గుర్రం శ్రీహరి, డీవైపీఎం సునీల్ ప్రసాద్, గీతారాణి, హారిణి, సేవా కార్యదర్శి మల్లేశ్వరి, ఉమాదేవి, లక్ష్మణ్, రాయమల్లు, సుధాకర్ పాల్గొన్నారు.



దీపాలంకరణ ముగ్గులను పరిశీలిస్తున్న సేవా ప్రతినిధులు